నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
26 నవంబర్ 2025



# కాటన్ మిల్లు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### ఎంపీ గురుమూర్తి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల):** తిరుపతి కాటన్ మిల్లు ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు ఎంపీ గురుమూర్తిని కలిసి తమ సమస్యలను వివరించారు. మిల్లు మూతపడిన తర్వాత తమకు రావాల్సిన జీతాలు, పీఎఫ్, గ్రాట్యూటీ వంటి బకాయిలు ఇంకా చెల్లించకపోవడం వలన తమ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. 1997 నుంచి పనిచేస్తున్న ఉద్యోగులకు ఇప్పటివరకు గ్రాట్యూటీ చెల్లించలేదని, 110 మంది శాశ్వత ఉద్యోగులకు గత 10 నెలలుగా జీతాలు చెల్లించకపోవడం తీవ్ర అన్యాయమని ఎంపీకి వివరించారు. అలాగే పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు పూర్తి గ్రాట్యూటీ ఇవ్వలేదని, వారికి కేటాయించిన క్వార్టర్లు శిథిలావస్థలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యలను పరిష్కరించి తమకు న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. గతంలో తమ పక్షాన నిలబడి ఈ సమస్యలను పార్లమెంట్‌లో పలుమార్లు ప్రస్తావించి, కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినందుకు ఎంపీ గురుమూర్తికి ఉద్యోగులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అప్పటి కేంద్ర జౌళి శాఖా మంత్రి పీయూష్ గోయల్‌ను కలిసి ప్రత్యేకంగా కోరిన విషయాన్ని గుర్తు చేశారు. మిల్లు పునరుద్ధరణకంటే ముందుగా పెండింగ్‌లో ఉన్న జీతభత్యాలు, పీఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరగా, ఆ సమయంలో ప్రభుత్వం మొత్తం బకాయిలను చెల్లించి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలు ఇంకా పూర్తిగా పరిష్కరించబడకపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యను మరోసారి పార్లమెంట్ వేదికగా బలంగా వినిపించి, ఉద్యోగులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఎంపీ గురుమూర్తి వారికి హామీ ఇచ్చారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



### సంస్థ ప్రసిడెంట్ కొల్లి శ్యామ్ బాబు

**నేటి సాక్షి నవంబర్ 25:రాజేంద్రనగర్:** ఉచిత ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చైతన్య రూరల్ డెవలప్మెంట్ సామాజిక సేవ సొసైటీ సంస్థ ప్రసిడెంట్ కొల్లి శ్యామ్ బాబు అన్నారు.అ సంస్థ ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని ఎర్రబోడ గ్రామములో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని తెలంగాణ స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ముఖ్య ఆహ్వానితులుగా హాజరై ప్రారంబించారు. అంతర్జాతీయ మోటివేషనల్ స్పీకర్ సామ్ గుంటి పాల్గొని శిభిరానికి హాజరైన గ్రామ ప్రజలను ఉద్దేశించి ఆరోగ్యపరమైన పలు సలహాలు సూచనలు,ఇచ్చారు.తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం అన్నారు. హైదర్‌గూడ, ఉప్పరపల్లి, అత్తాపూర్ గ్రామాల ప్రజలు సుమారు 380 మంది వైద్య సేవలను వినియోగించుకున్నారు.వీరిలో 197 మందికి కంటి అద్దాలు ఉచితంగా అందించగా,180 మందికి ఉచితంగా రక్తపరీక్షలు నిర్వహించడమే కాకుండా మందులను కూడ ఉచితంగా అందించడం జరిగింది.ఈ క్యాంప్ కు హాజరైన గ్రామ ప్రజలకు తమ సంస్థ ద్వారా ఈసీజీ సేవలను కూడ ఉచితంగానే అందుబాటులోకి తీసుకుని వచ్చామని సంస్థ ప్రసిడెంట్ కొల్లి శ్యామ్ బాబు తెలిపారు.డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి,సీనియర్ నాయకులు రగడంపల్లి శ్రవణ్, విజయ్ పాల్ రెడ్డి, మలాకి,కోరని దయానంద్,భరత్ రెడ్డి,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎల్.ఆర్.ఎస్, బి.పి.ఎస్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించండి

- ఇంచార్జి జాయింట్ కలెక్టర్, కమిషనర్ ఎన్.మౌర్య.



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల):** ప్రజల నుండి వచ్చిన ఎల్.ఆర్.ఎస్, బి.పి.ఎస్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్, కమిషనర్ ఎన్.మౌర్య పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్, బి.పి.ఎస్ దరఖాస్తుల పరిష్కారం, తదితర అంశాలపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులతో మంగళవారం కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలు, లే అవుట్లు క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం ఎల్.ఆర్.ఎస్, బి.పి.ఎస్ ద్వారా ప్రజలకు అవకాశం కల్పించిందని తెలిపారు. దీంతో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. నగరంలో రోడ్లను, పుట్ పాత్ లు ఆక్రమించడం జరగకుండా నిత్య పర్యవేక్షణ చేయాలని తెలిపారు. భవన నిర్మాణాలు ప్లాన్ ప్రకారం కాకుండా డీవేయేషన్ చేసి నిర్మాణాలు చేపడుతున్న వాటిని ప్రాథమిక దశలోనే అడ్డుకోవాలని తెలిపారు. అలాగే అనధికారిక ప్రకటన బోర్డులు ఏర్పాటు చేయకుండా చూడాలని అన్నారు. పెండింగ్ ఉన్న ప్రకటనల పన్నులు వసూలు చేయాలని అన్నారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్, బి.పి.ఎస్ ను నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ప్రజలను కోరారు. ఈ సమీక్షా సమావేశంలో ఏసీపీ లు మూర్తి, మధు, సర్వేయర్లు కోటేశ్వరరావు, గురువా రెడ్డి, మేనేజర్ హాసిమ్, టి.పి.ఎస్. వంశి, టిపిబివో లు, ప్లానింగ్ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కంఠాన్ని కాపాడండి సారూ..!





- రెండు కోట్ల విలువైన గ్రామకంఠం కబ్జా " అక్రమ నిర్మాణాలు
- స్పందించని రెవెన్యూ" జిల్లా కలెక్టర్ , ఆర్డీవో కు ఫిర్యాదు

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం :** గ్రామ కంఠానికి చెందిన భూమిలో కబ్జాకు పాల్పడి అక్రమ నిర్మాణాలు చేపట్టడంపై గ్రామస్తులు మంగళ వారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు అదే విధంగా బుధవారం తాసిల్దార్ కు గ్రామస్తుల ఫిర్యాదు మేరకు మండలంలోని అనుపల్లి గ్రామ రెవెన్యూ లెక్క దాఖల సర్వే నెంబరు 184/4 నందు సుమారు రెండు ఎకరాల 50 సెంట్లు బొప్పరాజు పల్లి జగనన్న కాలనీ అనుపల్లి క్రికెట్ పోటీలకు ఇతర క్రీడల పోటీలకు పంచాయతీలోని య-ువత వినియోగించుకుంటుండేవారు అదేవిధంగా ప్రభుత్వ కార్యక్రమాలను సైతం ఇదే స్థలంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులునిర్వహించేవారు రెవెన్యూ రికార్డుల ప్రకారం లో పేరండంగుళ్ళు నందు గ్రామకంఠంగా ,అనాధీనంగా నమోదు కాబడి ఉన్నది గతంలో ఈ స్థలంలో అనేకమంది ఆక్రమణలకు పాల్పడినప్పటికీ ఎప్పటికప్పుడు రెవెన్యూ అధికారులు అడ్డుకునేవారు అయ-ితే గత కొద్ది రోజులుగా తిరుపతికి చెందిన జవాది సురేష్ ,జవాదికుమార్ లు కలసి ఈ స్థలంలో కొంతమేర కబ్జా చేశారు ఈ విషయంపై రెవెన్యూ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ తాసిల్దార్ స్పందించడం లేదని గ్రామస్తులు వాపోయారు దీంతో కబ్జాదారులు యదేచ్చగా రాత్రి యందు జెసిబిలను వినియోగించి చదును చేసి అక్రమంగా రేకుల కట్టడాలను నిర్మించారు గదుల నిర్మాణం చేపట్టడంతో రెవెన్యూ అధికారుల దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లిన కనీస స్పందన లేదన్నారు ఈ నేపథ్యంలో నిర్మాణం గదుల నిర్మాణం కొనసాగించడం పట్ల ఆగ్రహించిన గ్రామస్తులు, యువత జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి కబ్జాదారుల నుండి భూమిని స్వాధీనం చేసుకొని క్రీడలకు, ప్రభుత్వ వివిధ కార్యక్రమాలకు వినియోగించుకోవాలని కోరుతూ అదే విధంగా న్యాయం చేయాలని చేయాలని వారు కోరారుతాసిల్దార్ ను వివరణ కోరగా ఆక్రమణకు గురైన గ్రామకంఠ స్థలానికి వీఆర్వో ను పంపించి నివేదిక తీసుకుని సేకరించి ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు

# 111 జీవోకు తూట్లు అక్రమ నిర్మాణాల జోరు

### కాటేదాన్ ఐలాలో విచ్చల విడిగా వెలుస్తున్న భారీ షెడ్లు



**నేటి సాక్షి నవంబర్ 25: ప్రతినిధి: శివకుమార్ :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్దేవపల్లి డివిజన్ కాటేదాన్ ఇండస్ట్రీయల్ ఏరియాలో విచ్చల విడిగా 111 జీవోకు విరుద్ధంగా పదుల సంఖ్యలో భారీ షెడ్ల నిర్మాణాలు ఏదేచ్చగా సాగుతున్నాయి.ఈ ప్రాంతం 111 జీవో పరిధిలోకి వస్తుంది. ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టేందుకు ఆస్కారం లేదు. అయినను దర్జాగా షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి.అక్రమ నిర్మాణాల పై ఐలా అధికారులకు ఎన్ని ఫిర్యాధులు అందినా కాముష్ ఉంటున్నారే తప్పు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అసలు ఐలా అధికారులు ఉన్నట్టా లేనట్టా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని స్థానిక ప్రజలు అంటున్నారు.ఐలా కార్యాలయానికి కమిషనర్ రారు,అక్రమ నిర్మాణాల పై పర్యవేక్షణ ఉండదు, అంతా కింది స్థాయి సిబ్బందే చూసుకుంటూ అక్రమార్కులతో కుమ్మక్కై అందిన కాడికి దండుకుంటూ అక్రమ నిర్మాణాలకు కావాల్సిన అన్ని పనులను వారి దగ్గర నుండి చక్కబెడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కమిషనర్ ఈ అక్రమ నిర్మాణాలపై దృష్టి కేంద్రీకరించి కట్టడి చేయాలనీ అలాగే కిందిస్థాయి సిబ్బంది పై కూడా చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజా ప్రతినిధులు అధికారులను సమన్వయం చేసుకోవాలి

### చవట గుంట సొసైటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) వెదురుకుప్పం :** మండలంలోని ప్రజా ప్రతినిధులు అధికారులను సమన్వయం చేసుకొని అభివృద్ధి పనులు చేసుకోవాలని చవట గుంట సింగల్ విండో చైర్మన్ సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం వెదురుకుప్పం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల సాధారణ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. నాయకులను ప్రజా ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు. మండలంలోని అన్ని పంచాయతీలలో ఉన్న గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే ప్రజా ప్రతినిధులు అధికారులు కలిసిమెలిసి ముందుకు నడవాలని సూచించారు. స్థానిక శాసనసభ సభ్యులు డాక్టర్ వి ఎం థామస్ నేతృత్వంలో వెదురు కుప్పం మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని హితవు పలికారు

# మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా వజ్రేష్ యాదవ్

### మంత్రి దూదిళ్ల శ్రీధర్ బాబును కలిసి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 25 :** మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు లిమేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇంచార్జ్, ఐటి శాఖ మంత్రివర్యులు దూదిళ్ల శ్రీధర్ బాబు సెక్రటేరియట్ లో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్స రెడ్డి భూపతి రెడ్డి, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# కౌన్సిల్ హాల్ లో గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి గురు స్వామి



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 25 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి జిహెచ్ఎంసి సమావేశం సందర్భంగా కౌన్సిల్ హాల్ లో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి గురు స్వామి

# మరికల్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం



**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 25 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు, ఇట్టి డ్రైనేజీ పనులకు రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్, మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరన్న, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్, నాయకులు రామకృష్ణ, గోవర్ధన్,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతును అభినందించిన శాస్త్రవేత్తలు

**శ్యాంప్రసాద్, భాస్కర్**



**నేటి సాక్షి, కొడిమ్యాల నవంబర్, 25 :** జిల్లా ఉద్యాన అధికారి –. శ్యామ్ ప్రసాద్,జిల్లా వ్యవసాయ అధికారి వి భాస్కర్, ఆధ్వర్యం లోమంగళవారం కొడిమ్యాల మండలం కొండాపూర్ గ్రామం లో గుమ్మడిదరి వెంకటి ఆయిల్ పామ్ తోటను సందర్శించి తగు సూచనలు చేశారు. మొక్కల చుట్టూ తేమ , గడ్డి మొలవకుండా ఆర్గానిక్ ముల్చ్ ల చెట్టు మట్టలు, ఉనక వేసుకోవడం జరిగింది. ఆయిల్ పామ్ లో అంతర్ పంట గ పసుపు, అల్లం పంటలు వేసుకోవడం జరిగింది. ఆయిల్ పామ్ లో అంతర్ పంట వేస్తూ, వినూత్న పద్ధతిలో మల్చింగ్ చేస్తున్న రైతు వెంకట్ నీ అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి, ఉద్యాన విస్తరణ అధికారి %చీ%. అనిల్, రైతులు పాల్గొన్నారు.

# వరి విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి




**నేటి సాక్షి, నారాయణపేట, నవంబర్ 25 :** రాష్ట్ర ప్రభుత్వం రైతు వేదికల ద్వారా సరఫరా చేస్తున్న సబ్సిడీ వరి విత్తనాలను అరికల్ మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి మహమ్మద్ రహిమాన్ ఖాన్ తెలిపారు. మంగళవారం మరికల్ మండల కేంద్రంలోని వ్యవసాయ రైతు వేదికలో రైతులకు సబ్సిడీపై అందజేస్తున్న చేస్తున్న వరి విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి రహిమాన్ మాట్లాడుతూ 27 క్వింటాలు మంజూరయ్యా అన్నారు. 575 సబ్సిడీతో ఇవ్వడం జరుగుతుందన్నారు. యువసేన అధికారులు పరుశు రాం, కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, వీరన్న, రామన్ గౌడు, హరీష్ కుమార్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

- **అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం**



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 25 :**నిజాంపేట మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మధురా నగర్ కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న అష్ట లక్ష్మీ సమేత ఆలయ నిర్మాణం కోసం నిజాంపేట కు చెందిన ప్రణవీ ఇన్ఫ్రా డేవలప్పర్స్ అధినేత ఎం నాగ మురళి కృష్ణ ఆలయ గర్భగుడి నిర్మాణం, గర్భగుడి శిఖర నిర్మాణం కోసం 3,00,000/- లక్ష్యల రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు, ముఖ్య అతిధిగా నిజాంపేట మున్సిపల్ కార్పోరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జంట నగరాలలో అష్టలక్ష్మి సమేత ఆలయాలు అరుదుగా ఉన్నాయన్నారు, మధురా నగర్ కాలనీలో అష్ట లక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించడం అభినందనీయం, దాతల సహకారంతో నూతనంగా నిర్మిస్తున్న ఆలయ నిర్మాణం చివరి దశకు చేరుకుందని దాతలు ముందుకు వచ్చి వస్తురూపేనా,ధన రూపేణా సహకరించి ఆలయ నిర్మాణానికి తమ వంతుగా సహకరించాలన్నారు. ఆలయ గర్భగుడి నిర్మాణం,ఆలయ శిఖర నిర్మాణానికి ముందుకు వచ్చి 3 లక్ష్యల రూపాయలు విరాళంగా అందజేసిన ఎం.నాగ మురళి కృష్ణను ఆయన అభినందించారు, ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశాడు,ఆలయ నిర్మాణంలో తన వంతు సహకారం అందిస్తానాని,ఆలయ నిర్మాణం పూర్తి చేయడానికి ఒక ప్రణాళికా బద్దంగా ముందుకు వెళ్లాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జి.విష్ణువర్ధన్ రావు,పి.రాంబాబు,సి హెచ్.లింగయ్య, హన్మంత్ రావు,చలసాని హేమంత్ రావు,ఆర్.ఏ.మద్దయ్య, రామ లక్ష్మారెడ్డి,ఆలయ ప్రధాన అర్చకులు మారుతి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పంట వ్యర్థాలు కాల్చడం వల్ల కలిగే నష్టాలు



- **వివరించిన శాస్త్రవెత్తలు,వి. భాస్కర్. జి. శ్యామ్ ప్రసాద్.**

**నేటి సాక్షి,కొడిమ్యాల నవంబర్ 25 :** రైతు నేస్తం లో బాగంగా మంగళవారం కోడిమ్యాల,పూడూరు, తిరుమలాపూర్ రైతు వేదికల్లలో రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం జరిగింది. విత్తన చట్టం కొత్త బిల్లు 2025, పంట వ్యర్థాలు కాల్చడం వల్ల కలిగే నష్టాలు, పంట అవశేషాలు వినియోగం గురించి శాస్త్రవేత్తలు వివరించారు. కోడిమ్యాల రైతు వేదిక లో జిల్లా వ్యవసాయ అధికారి v. భాస్కర్ , జిల్లా ఉద్యాన అధికారి G. శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు. నూతన విత్తన చట్టం మీద రైతుల అభిప్రాయాలు తీసుకోడం జరిగింది. దీనిలో భాగంగా డబ్బు జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ, విత్తన నష్టం వల్ల నష్టపరిహారం రైతులకి జిల్ల స్థాయిలోనే అందేలా, అలాగే రైతు స్తాయి లో విత్తనోత్పతి చేస్తే మార్కెటింగ్ వివాదాన్ని నూతన చట్టం లో పొందుపర్చాలని కోరడం అయినది. అనంతరం కొండాపూర్ గ్రామంలో నూనె రాములు ఫీల్డ్ ను సందర్శించి పంట అవశేషాలు కాల్చడం వల్ల కలిగే నష్టాలు వివరించడం జరిగింది. పంట వ్యర్థాలు కాల్చకుండా ,కలియదున్నలని అలాగే కలియ దున్ని మురుగు బెట్టి,పైన పేరుకుపోయిన నీటిని తీసియేయాలని రైతులకి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి జ్యోతి, ఏఈఓ లు శ్రీలత, రాజేష్.గ్రీష్మ ,మాజీ mptc డబ్బు జగన్మోహన్ రెడ్డి, అభ్యుదయ రైతు వెలుముల రామ్ రెడ్డి, HEO అనిల్ కుమార్. రైతులు పాల్గొన్నారు.

# కోరుట్లలో డాక్టర్ సర్దార్ జఫరుల్లా అమీర్ కన్నుమూత

- **చికిత్సా రంగంలో సేవలందించిన ఆర్ఎంపీ వైద్యుని మృతికి ముస్లిం సమాజంలో విషాదం**
- **కరీంనగర్ ప్రతిమా హాస్పిటల్‌లో తుదిశ్వాస**



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల పట్టణం నిజాంపురా (జామే మసీదు సమీపం) కు చెందిన ప్రముఖ ఆర్ఎంపీ వైద్యుడు జనాబ్ సర్దార్ జఫరుల్లా అమీర్ సాబ్ కరీంనగర్ ప్రతిమా హాస్పిటల్‌లో అకస్మికంగా మ-రణించారు. 'ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్' అంటూ ముస్లిం సమాజం తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసింది. మరణించిన అమీర్ సాబ్, స్థానికంగా పేరుపొందిన అమీర్ సాబ్ టీచర్ పెద్ద కుమారుడు. కోరుట్ల ఓల్డ్ బస్టాండ్ ప్రాంతానికి చెందిన ఫజల్ , అబ్దుల్లా , హాఫిజ్ బర్కత్ లకు తండ్రి.!

**సేవాభావంతో నిలిచిన వ్యక్తిత్వం**

కోరుట్ల పట్టణంలో ఎన్నో ఏళ్లుగా ఆర్ఎంపీ డాక్టర్‌గా సేవలందించిన జఫరుల్లా అమీర్ సాబ్ వైద్యం ద్వారా పేద బాధితులకు సహాయపడుతూ సానుభూతితో వ్యవహరించే వ్యక్తిగా ప్రసిద్ధి చెందారు. ఆయన మరణవార్త తెలిసిన క్షణం నుండి నిజాంపురా ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.ముస్లిం సమాజం తరఫున 'అల్లాహ్ తాలా మరహూం జఫరుల్లా అమీర్ సాబ్‌కు మగ్ఫిరత్ (క్షమ) ప్రసాదించి, జన్నతుల్ ఫిర్దౌస్‌లో ఉన్నత స్థానం ఇవ్వాలి. కుటుంబ సభ్యులకు ధైర్యం, సహనం ప్రసాదించాలి' అంటూ ప్రార్థనలు చేశారు. పట్టణంలోని అనేక వర్గాల ప్రజలు కూడా కుటుంబానికి తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# పాఠశాల మైదానం కు మరమ్మత్తు పనులు



**నేటి సాక్షి, నారాయణపేట, నవంబర్ 25 :** నారాయణపేట జిల్లాలోని మందిపల్లి గ్రామంలో ఈరోజు యుపిఎస్ మంది పల్లి పాఠశాలలో ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులు మైదానంలో ఆడుకోవడానికి వీలుగా 11 ట్రిప్పుల ఎర్రమట్టిని వేయించడం జరిగింది ధర్మ సమాజ పార్టీ మండల అధ్యక్షులు సిహెచ్ నరేష్ మహారాజ్ జిల్లా నాయకులు మల్లికార్జున మహారాజ్ వెంకటేష్ మహారాజులు పాల్గొన్నారు గతంలో కూడా విద్యార్థులకు దాహార్తిని తీర్చేందుకు 2023 నుండి ఇప్పటివరకు ఫిల్టర్ వాటర్ ని అందజేయడం జరిగింది వీరి సేవా కార్యక్రమాలకు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం నర్సింలు, ఎం శ్రీనివాసులు, అనిత, అంగన్వాడి టీచర్ జానకమ్మ , విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# కారు టాక్టరు డి పలువురికి గాయాలు



**నేటి సాక్షి నారాయణపేట నవంబర్ 25 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని కన్మనూరు గ్రామ స్టేజి సమీపంలో మంగళవారం నాడు కారు టాక్టరు ఢీకొన్న సంఘటనలో పలువురికి గాయాలు అయ్యాయి. గాయాలైన వారిని చికిత్స నిమిత్తం మహబూబ్నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మరికల్ పోలీసులు తెలిపారు.

# మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.**

**నేటి సాక్షి వికారాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళల ఆర్థిక అభివృద్ధి సంక్షేమం కోసం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మంగళవారం జిల్లాలో 9,232 స్వయం సహాయక సంఘాల మహిళలకు 7.38 కోట్ల రూపాయలు జులై , 2025 వరకు వడ్డీ లేని రుణాలు ముఖ్య మంత్రి చేతుల మీదుగా విడుదల చేయగా మంగళవారం స్వయం సహాయక సంఘాల మహిళల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. పరిగి 2781 సంఘాలకు 2.23 ,కోడంగల్ 1,101 సంఘాలకు 0.84, తాండూర్ 2,113సంఘాలకు 1.77, వికారాబాద్ 2,664 సంఘాలకు 2.20 కోట్ల రూపాయలు , నియోజకవర్గాలలో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు జమ చేయడం జరిగిందన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం

## ఎమ్మెల్యే. గిత్త. జయసూర్య.



**నేటి సాక్షి 25 పాములపాడు :** ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా జూటూరు గ్రామానికి చెందిన జి.చంద్రకళ కి 15860 /- రూపాయలు చెక్కును ఎమ్మెల్యే గిత్త.జయసూర్య అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై- కే.సురేష్ బాబు, ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్, మండల కన్వీనర్- జి.రవీంద్రారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ హరినాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు తిమ్మారెడ్డి, బండ్లమూరి.వెంకటేశ్వరరావు, టిడిపి బిసి సెల్ మండల అధ్యక్షుడు- కంభం.మోహన్ గౌడ్, మిట్టకందాల మాజీ సర్పంచ్ జి.హరి ప్రసాద్ యాదవ్, జూటూరు నాయకులు నాయిని.మధు, నాయిని.ఉపేంద్ర, యూనిట్ ఇంచార్జ్ రాము, రామకృష్ణ, పూసల కృష్ణ, మద్దిలేటి, రామస్వామి, అర్జున్ గౌడ్, పాములపాడు సొసైటీ చైర్మన్- రాయపాటి.గోవిందు, రుద్రవరం సురేష్, తెలుగు యువత మండల అధ్యక్షుడు-షేక్.కరీంబాష, లింగాల సర్పంచ్ మల్లేశ్వర్ రెడ్డి, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్- లింగాల.నాగరాజు, శంకర్ గౌడ్, యేసేపు, అల్లిసాహెబ్, తుమ్మలూరు సర్పంచ్ వి.వరప్రసాద్, మేకల.రాజశేఖర్, నాగలక్ష్మి రెడ్డి, ఐటీడీపి రమేష్ నాయక్, ఇబ్రహీం, మనోహర్, ప్రేమరాజు, లింగాల స్వాములు, అగ్రికల్చర్ అధికారి ఎం.వి. మహేశ్వర్ రెడ్డి, ఈ ఓ పి ఓ ఆర్ డి-సులోచన, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి తాతయ్య గంగమ్మ గుడి కి ఆర్యవైశ్యుల విరాళం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి :** తాత్యయగుంట గంగమ్మ ఆలయానికి ఆర్యవైశ్య సంఘం ఆరులక్షల వెయ్యిన్ని నూట పదహారు రూపాయలు విరాళం అందించింది. మంగళవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చేతుల మీదుగా పాలకమండలి చైర్మన్ మహేష్ యాదవ్ కు చెక్కును ఆర్యవైశ్య సంఘం నేతలు దిండుకుర్తి నరసింహులు అందించారు. అమ్మవారి ఆలయ విస్తరణ కోసం స్థలం కొనుగోలుకు తమ ఆర్యవైశ్య సంఘం తమ వంతుగా ఆరు లక్షల విరాళం అందించిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. దానగుణంలో ఆర్యవైశ్యులు అందరికన్నా ముందు నిలుస్తారని ఆయన చెప్పారు. గతంలోనూ గంగమ్మ ఆలయం కుంభాభిషేకం సమయంలో శిఖరాన్ని బంగారుతాపడం చేసే అదృష్టం తమ సంఘానికి కలిగిందని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దిండుకుర్తి నరసింహులు తెలిపారు. వాసవీ మాత ఆశీస్సులతో గంగమ్మ ఆలయ అభివృద్ధికి తమవంతు సాయం భవిష్యత్ లోనూ అందిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజా రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు సుకుమార్, రమేష్, శ్రీరాములు, సురేష్, మధుసూదన్, రామ్మూర్తి, రమేష్ ,సందీప్ , చంద్రశేఖర్, సుష్మ, శేఖర్ ,శ్రీదేవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు వడ్డీలేని రుణ చెక్కుల పంపిణీ



**నేటి సాక్షి, బెజ్జంకి :** మానకొండూర్ నియోజకవర్గంలో మహిళా సంఘాలకు వడ్డీలేని రుణ చెక్కుల పంపిణీ మంగళవారం చేశారు. ఇందులో భాగంగా బెజ్జంకి మండలంలోని 681 మహిళా సంఘాలకు మొత్తం రూ.72 లక్షల చెక్కులను ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ అందజేశారు. కార్యక్రమంలో ఏపీఎం పరశురాములు, మండల సమాఖ్య అధ్యక్షురాలు రేవోజు శైలజ, అలాగే వీవో అధ్యక్షులు స్వరూప, శోభ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నందయ్య

## కోరుట్ల పట్టణ డీలర్ల అసోసియేషన్ ఆత్మీయ సత్కారం

## రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు అందించాలని ఆకాంక్ష



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** ఇటీవల తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నియమించిన జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షుడు, సీనియర్ నాయకులు నందయ్యకు మంగళవారం కోరుట్ల పట్టణ డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో డీలర్ల తరపున నందయ్యకు పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించారు. రాబోయే రోజుల్లో ఆయన మరెన్నో ఉన్నత బాధ్యతలు చేపట్టి, పార్టీని మరింత బలోపేతం చేయాలని అందరూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో కోరుట్ల పట్టణ డీలర్ల అసోసియేషన్ నాయకులు జేరుపోతుల శంకర్, మగ్గిడి వెంకటి, ఎల్లంకి రమేష్, నూనె నవీన్, శ్రీపతి పరమేశ్వర్, గుడ్ల శ్రీనివాస్, ఆడెపు సతీష్, శ్రీమన్నారాయణ, తాటికొండ అశోక్, కుంచెం వెంకటేష్, ఇంతియాజ్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఇంతటి ఆత్మీయ సన్మానం జరగడం సంతోషంగా ఉందని నందయ్య మాట్లాడుతూ... జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడతామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు అందరూ ఐక్యంగా ఉంటే రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ




- తంగడపల్లి మడికట్టు గ్రామంలో విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ
- పమేనా రాములు సొంత నిధులతో చేసిన సేవకు గ్రామం ప్రశంసలు

**నేటి సాక్షి ప్రతినిధి చేవెళ్ల న్యూస్ :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం తంగడపల్లి మడికట్టు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పమేనా రాములు స్వంత నిధులతో విద్యార్థుల కోసం యూనిఫాంలను ఏర్పాటు చేయడం గ్రామంలో విశేష చర్చనీయాంశమైంది. ఆయన ప్రత్యేక ఆహ్వానంతో ఈ కార్యక్రమా నికి చీఫ్ గెస్ట్‌గా ఎమ్మెల్యే కాలే యాదయ్య గారు హాజరై విద్యార్థులకు యూనిఫాంలను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య గారు మాట్లాడుతూ,సమాజ సేవ అంటే మాటలు కాదు చర్యలు. పమేనా రాములు స్వయంగా తన సొంత నిధులతో విద్యార్థులకు యూనిఫాంలు అందించడం అభినందనీయం. గ్రామాభివృద్ధిలో ఇలాంటి వ్యక్తులు ముందుండాలి. అని ప్రశంసించారు. పమేనా రాములు మాట్లాడుతూ,గ్రామంలోని ప్రతి విద్యార్థి విద్యలో ముందుకు సాగాలి. పిల్లలు సంతోషంగా చదువుకోవాలి అన్నదే నా అభిలాష. అందుకే నా స్వంత నిధులతో ఈ యూనిఫాంలు అందజేశాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గోపాల్ వెంకటేష్ గ్రామ చిన్నలు గ్రామ పెద్దలు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

# రైతు పక్షపతిగా నారా చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారు

## నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నేటి సాక్షి 25 నంద్యాల నందికొట్కూరు :** మాది మంచి రైతు ప్రభుత్వం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతు పక్షపతిగా పాలన చేస్తున్నారు, రైతల మేలుకోసం రైతన్నా.. మీ కోసం అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఇంటి ఆవరణలో రైతన్నా.. మీకోసం అవగాహన సధస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీ, మైకనేజేషన్ టెక్నాలజీ, ప్రకృతి వ్యసాయం, ఆధునిక టెక్నాలజీ వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్, పెట్టుబడి సాయం రైతులకు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మా ఉమ్మడి ప్రభుత్వం అని, ఉమ్మడి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, సీఎం చంద్రబాబు నాయకత్వంలో వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నాం అన్నారు. 'రైతన్నా-మీకోసం కార్యక్రమాన్ని ఈ నెల నవంబర్ 24 నుండి 29 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులకు వ్యవసాయం గిట్టుబాటు కావాలనే లక్ష్యంతో ఉమ్మడి ప్రభుత్వం పంచ సూత్రాల విధానాన్ని అమలు చేస్తోందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.



**నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్ (AgriTech), ఫుడ్ ప్రాసెసింగ్,**

ప్రభుత్వాల మద్దతు, ఈ పంచ సూత్రాల ద్వారా వ్యవసాయ రంగంలో పెనుమార్పులు తీసుకొచ్చి, అన్నదాతలకు అన్నివిధాలా అండగా సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి, రైల్వే జోనల్ వినియోగదారుల సలహా కమిటీ మెంబర్ నాగేశ్వరావు, రైతులు చంద్రుడు, శివ, కరీం, సత్యం రెడ్డి, సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ, నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



- వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, జాతీయ రహదారులు, క్రిష్ సిటీ, శ్రీ సిటీ, భూసేకరణ, నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ డా,, ఎస్. వెంకటేశ్వర్

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి, నవంబర్ 25 :** వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, జాతీయ రహదారులు, క్రిష్ సిటీ , ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి అంశాలపై పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ రహదారులకు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, క్రిష్ సిటీ, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో, తిరుపతి, శ్రీ కాళహస్తి, సూళ్ళూరుపేట, ఆర్డిఓలు రాం మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, ఏపిఐ.సిడిసి సిఈ, నాగబూషణం, క్రిస్ సిటీ పి డి ఆంజనేయులు, ఏపిఐఐసి నెల్లూరు జడ్ఎం ఎల్. శివకుమార్, జాతీయ రహదారుల పిడి లు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... తిరుపతి జిల్లాలో వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, జాతీయ రహదారులు, క్రిష్ సిటీ కి సంబంధించి భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి శ్రీ సిటీ లోని పేస్ -1, పేస్ -2 సంబంధించి అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ లను ఆదేశించారు. అలాగే అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, నేషనల్ హై వే ప్యాకేజ్ 2,3,4 ఎడిబి రోడ్లు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, కృష్ణపట్నం పవర్ కార్పోరేషన్ అధికారి హర్షవర్ధన్ రెడ్డి, క్రిస్ సిటీ అధికారి చెన్నకేశవులు, భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల పట్టణ భవిష్యత్తుకు పునాది



- కోరుట్ల పట్టణ భవిష్యత్తుకు పునాది
- అమృత్ 2.0 లో 'మాస్టర్ ప్లాన్' కోసం..
- నేటి నుంచి 5 రోజులపాటు విస్తృత సర్వే ప్రారంభం

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల మున్సిపాలిటీలో రేపటి నుంచి (26-11-2025) ప్రతిష్టాత్మక అమృత్ 2.0 పథకం కింద మాస్టర్ ప్లాన్ తయారీకి భారీ క్షేత్ర సర్వే మొదలవుతోంది. రోవర్, DGPS, CORS సాంకేతికతలతో 33 వార్డుల్లోని ప్రతి రోడ్డు, డ్రైన్, ఇంటి నంబరు, యజమాని వివరాలతో సహా అన్ని మౌలిక సదుపాయాలను డిజిటల్ మ్యాప్ చేయనున్నారు. ఈ సర్వే విజయం పట్టణం రూ. వందల కోట్ల అభివృద్ధి పథకాలకు దారి తీస్తుందని మున్సిపల్ కమిషనర్ రవిందర్ తెలిపారు.

## అసలు అమృత్ 2.0 అంటే ఏమిటి.?

అమృత్ 2.0 (అటల్ మిషన్ ఫర్ రిజువినేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్ఫర్మేషన్ 2.0) భారత ప్రభుత్వం 2021లో ప్రవేశపెట్టిన రెండో తరం పట్టణ మౌలిక సదుపాయాల మిషన్. మొదటి అమృత్ (2015-2021) పథకం తర్వాత దీన్ని రూ. 2.77 లక్షల కోట్లతో 2021-2026 వరకు అమలు చేస్తున్నారు. ప్రధాన లక్ష్యం దేశంలోని 4,700కు పైగా పట్టణాల్లో ప్రతి ఇంటికీ 100 శాతం ట్యాప్ ద్వారా తాగునీరు, పూర్తి డ్రైనేజీ వ్యవస్థ, చెరువుల పునరుద్ధరణ, ఆకుపచ్చ ప్రదేశాలను అభివృద్ధి చేయనున్నారు.

## 'ఈ-మాస్టర్ ప్లాన్' కోరుట్లకు ఎంతవరకు ప్రయోజనం.!

కోరుట్ల పట్టణం గత ఐదేళ్లలో వేగంగా విస్తరిస్తోంది. కొత్త కాలనీలు, రోడ్లు, భవనాలు పెరుగుతున్నాయి. కానీ పాత డ్రైనేజీ వ్యవస్థ, నీటి సరఫరా సమస్యలు, రోడ్ల అస్తవ్యస్తత ఇంకా పరిష్కారం కాలేదు. అమృత్ 2.0 కింద కోరుట్ల మున్సిపాలిటీకి రూ. 100 కోట్లకు పైగా నిధులు రావచ్చని అంచనా. ఆ నిధులు ఎక్కడ, ఎలా ఖర్చు చేయాలి? భవిష్యత్తులో ఎక్కడ రోడ్లు వేయాలి, ఎక్కడ పార్కులు, ఎక్కడ డ్రైన్లు - ఇవన్నీ నిర్ణయించే శాస్త్రీయ 'మాస్టర్ ప్లాన్'కు ఈ సర్వే పునాది అవుతుందంటున్నారు.!

## ఈ సర్వేలో ఏమేం సేకరిస్తారు?

M/s. RSI SOFTECH INDIA PVT LTD సిబ్బంది 26 నుంచి 30 నవంబర్ 2025 వరకు ఐదు రోజుల పాటు 33 వార్డుల్లోనూ తిరుగుతారు. వీరు ఉపయోగించే సాంకేతికతలు: రోవర్ సర్వే (సెంటీమీటర్ ఖచ్చితత్వం) DGPS (డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్) CORS నెట్వర్క్ (కంటిన్యూస్లీ ఆపరేటింగ్ రిఫరెన్స్ స్టేషన్)

## సేకరించే డేటా:

ప్రతి ఇంటి ఖచ్చితమైన GPS కోఆర్డినేట్స్ ఇంటి నంబరు, యజమాని పేరు, ఫోన్ నంబరు రోడ్ల వెడల్పు, రకం (బీటీ/సీసీ) అండర్గ్రౌండ్ డ్రైనేజీ లైన్లు, మాన్హోల్స్ తాగునీటి పైప్లైన్లు, వాల్వులు విద్యుత్ పోల్స్, ట్రాన్స్ఫార్మర్లు చెరువులు, బోదెలు, ఆకుపచ్చ ప్రదేశాలు

## ప్రజలు ఎలా సహకరించాలి.?

సర్వే బృందం మున్సిపాలిటీ అధికారులతో కలిసి, గుర్తింపు కార్డులు, అధికారిక లేఖలతో వస్తారు. ఇంటి యజమానులు లేదా కుటుంబ సభ్యులు ఉంటే: ఇంటి నంబరు, యజమాని పేరు సరిగా చెప్పండి ఆధార్ కార్డు/మొబైల్ నంబరు ఇస్తే భవిష్యత్తులో నీటి కనెక్షన్, ఆస్తి పన్ను వంటివి సులువుగా లభిస్తాయి డ్రైనేజీ, నీటి సమస్యలు ఉంటే వెంటనె ఫిర్యాదు చేయండి - అది మాస్టర్ ప్లాన్లో రికార్డు అవుతుంది కోరుట్ల పురపాలక సంఘం కమిషనర్, అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ..మీ ఇంటి వద్ద ఐదు నిమిషాల సహకారం... కోరుట్ల భవిష్యత్తును 50 ఏళ్లు ముందుకు తీసుకెళ్తుందని మున్సిపల్ కమిషనర్ రవిందర్ తెలిపారు.ఈ సర్వే విజయవంతమైతే 2026లో కోరుట్లకు కొత్త రోడ్లు, పూర్తి డ్రైనేజీ వ్యవస్థ, 24ఐ7 తాగునీరు, స్మార్ట్ పార్కులు %-% ఇవన్నీ దశలవారీగా నిజమవుతాయి. అందుకే... నేటి నుంచి మొదలయ్యే ఈ చారిత్రక సర్వేకు ప్రతి కోరుట్ల వాసీ పూర్తి సహకారం అందించాలని మున్సిపల్ కమీషనర్ పేర్కొన్నారు.

# వైభవంగా శ్రీ పద్మావతి అమ్మవారి పంచమీ తీర్థం



- అసంఖ్యాకంగా పాల్గొన్న భక్తులు
- అధికారులు, సిబ్బంది, పోలీసులు, శ్రీవారి సేవకుల సేవలను అభినందించిన టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు
- పంచమి తీర్థం లో పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు,తుడా ఛైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి దంపతులు

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** శ్రీ పద్మావతి అమ్మవారు అవతరించిన పంచమి తిథిని పురస్కరించుకుని కార్తీక బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన మంగళవారం పంచమీ తీర్థం(చక్రస్నానం) అశేష భక్తజనవాహిని మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. పద్మ పుష్కరిణిలో అసంఖ్యాకంగా పవిత్రస్నానం ఆచరించిన భక్తులు ఆధ్యాత్మిక తన్మయత్వాన్ని పొందారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ, లక్షలాది మంది భక్తుల సమూహంలో అమ్మవారి పంచమీతీర్థ మహోత్సవం వైభవోపేతంగా జరిగిందన్నారు. వేలాదిమంది భక్తులు పుణ్య స్థానాలు ఆచరిస్తున్నట్లు చెప్పారు. భక్తులకు ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలగకుండా టిటిడిలోని అన్ని విభాగాలు పటిష్టమైన ఏర్పాట్లు చేసి, విజయవంతంగా జరిగాయన్నారు. అన్ని విభాగాల అధికారులు, భద్రతా సిబ్బంది, పోలీసులు, శ్రీవారి సేవకులు, పారిశుద్ధ్య కార్మికులు విశేషంగా కృషి చేశారని వారిని అభినందించారు. భక్తులందరికీ అమ్మవారి కరుణాకటాక్షాలు కలగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అంతకుముందు ఉదయం శ్రీ పద్మావతి అమ్మవారు పల్లకీలో ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించారు. అనంతరం అమ్మవారికి ఆస్థానం నిర్వహించి ఉత్సవర్లను ఊరేగింపుగా పంచమీతీర్థ మండపానికి వేంచేపు చేశారు. తిరుమల శ్రీవారి ఆలయం వద్ద తెల్లవారుజామున 4.30 గంటలకు బయలుదేరిన సారె ఉదయం 11 గంటలకు తిరుచానూరు అమ్మవారి ఆలయానికి చేరుకుంది. అర్చకులు పంచమి తీర్థ మండపంలో సారెను అమ్మవారికి సమర్పించి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.

## అమ్మవారికి శ్రీవారి కానుక

శ్రీ పద్మావతి అమ్మవారి పంచమీ తీర్థం సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామివారు కానుకలు పంపారు. రూ.1.31 కోట్లు విలువైన 1.14 కిలోల బరువు గల బంగారు కమలముల హారం, వజ్రాల అడ్డిగ నగ, సారెతో పాటు తిరుపతి పురవీధులలో ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి అలంకరించారు.

## శోభాయమానంగా సిరులతల్లికి స్నపనతిరుమంజనం

పంచమీ తీర్థ మండపంలో అమ్మవారికి, చక్రత్తాళ్వార్కు ఉదయం వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో విశేషంగా అభిషేకం చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి అలంకరించిన కుంకుమపువ్వు, పైనాపిల్, డ్రై ఫ్రూట్స్, రెడ్ మరియు ఎల్లో రోజాపెటల్స్, వట్టివేరు, తులసిమాలలు, కిరీటాలు భక్తులకు కనువిందు చేశాయి.పంచమి తీర్థం సందర్భంగా పంచమి మండపం వద్ద ఒక టన్ను పుష్పాలతో ఏర్పాటు చేసిన మండపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఇందులో తామర పూలు, రోజాలు, లిల్లీలు తదితర సంప్రదాయ పుష్పాలు, కట్ ఫ్లవర్స్ తో గార్డెన్ సిబ్బంది అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు.మధ్యాహ్నం 12.10 నుండి 12.20 గంటల మధ్య పంచమి తీర్థం(చక్రస్నానం) ఘట్టం ఘనంగా జరిగింది. చక్రత్తాళ్వార్తో పాటు పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తజనం పద్మ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు.కాగా రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు బంగారు తిరుచ్చి వాహనంలో అమ్మవారి ఉత్సవర్లను ఊరేగించనున్నారు. అనంతరం రాత్రి 10 నుండి 11 గంటల వరకు శాస్త్రోక్తంగా ధ్వజావరోహణం జరుగనుంది. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, టీటీడీ ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు, ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్, చంద్రగిరి ఎంఎల్ఏ శ్రీ పులివర్తి నాని, పలువురు బోర్డు సభ్యులు శ్రీ ఎన్. సదాశివరావు, శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, శ్రీ నరేష్ కుమార్, శ్రీ ఎం.శాంతారామ్, శ్రీమతి జానకి దేవి, శ్రీమతి అనుగోలు రంగశ్రీ, ఎక్స్ అఫిషియో మెంబర్ శ్రీ సి.దివాకర్ రెడ్డి, జెఈవో శ్రీ వి.వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీ కే.వి. మురళీకృష్ణ, ఎస్పీ శ్రీ ఎల్ . సుబ్బరాయుడు, సిఈ శ్రీ సత్యనారాయణ, ఎఫ్ ఏ అండ్ సీఏవో శ్రీ ఓ బాలాజీ, డెప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.నవంబరు 26న పుష్పయాగం నవంబరు 26వ తేదీ బుధవారం ఆలయంలో పుష్పయాగం సాయంత్రం 5 నుండి 8 గంటల వరకు వైభవంగా జరిగింది

# మహిళల ఆర్థిక ప్రగతే దేశ అభివృద్ధి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నేటి సాక్షి - లక్షెట్టిపేట(రేగుంట ప్రసాద్) నవంబర్ 25 :** మహిళల ఆర్థిక ప్రగతే దేశ అభివృద్ధి అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీ లేని రుణాల పంపిణీ పథకంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, మండలాల తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి లబ్ధిదారులకు వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల అభివృద్ధి లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తుందని, ఇందులో భాగంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందిస్తుందని తెలిపారు. మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళను కుటుంబ పెద్దగా గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా కోళ్ళ పెంపకం, డైరీ ఫార్మ్, క్యాంటీన్ ఇతర వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేయడం జరిగిందని, మందమర్రి మండలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుతో పాటు మిగతా ప్రాంతాలలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, దండేపల్లి మండలంలో మహిళల నిర్వహణలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని, మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకెపి ఆధ్వర్యంలో మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. అనంతరం మంచిర్యాల నియోజకవర్గంలోని 1618 స్వయం సహాయక సంఘాలకు రూ.1 కోటి 43 లక్షల 61 వేల రూపాయల వడ్డీ లేని రుణాల పంపిణీ చెక్కును అందజేశారు.అనంతకుముందు పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతు ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అండగా ఉంటుందని వివరించారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్,తహసీల్దార్ దిలీప్ కుమార్, ఎంపీడీఓ సరోజ, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పింగళి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నలిమేల రాజు, పట్టణ అధ్యక్షడు ఆరీఫ్, నాయకులు కందుల మోహన్, గుత్తికొండ శ్రీధర్,సీసీ లచ్చన్న, మహిళా సమాఖ్య ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గణిత ప్రయోగ దీపికను సద్వినియోగం చేసుకోవాలి



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని బకలవాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం డివిజన్ లోని గణిత ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన జరగడానికి ప్రయోగ దీపిక ఎంతో అవసరం అని అన్నారు. అనంతరం రిసోర్స్ పర్సన్స్ సైదిరెడ్డి, మేహరాజ్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు కొర్ర కృష్ణ కాంత్ నాయక్ మాట్లాడుతూ, గణితప్రయోగ దీపిక అనేది విద్యార్థి కేంద్రీకృతమై ప్రయోగాలు చేయడం ద్వారా గణిత సమస్యలు విద్యార్థులకు సులభంగా అర్థమవుతుందని అన్నారు. తద్వారా కఠిన సమస్యలను సులభంగా నేర్చుకోవడానికి వీలుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎంఎఫ్ నాయకులు పండిత్ రెడ్డి, జ్యోతి, శ్రీశైలం, రామిరెడ్డి, గణిత ఉపాధ్యాయులు సైలాబ్, వెంకటేశ్వర్లు, బాలు, సంతోష్, శశిధర్ రెడ్డి, నానితారియ, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, శోభ తదితరులు పాల్గొన్నారు.

# దళిత సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ ప్రతీక్ జైన్ కి వినతి పత్రం



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్: నవంబర్ 26 నా 1949లో మన రాజ్యాంగం ఆమోదించబడిన చారిత్రాత్మక రోజును మనం స్మరించుకోవాలని, రాజ్యాంగం భారత ప్రజాస్వామ్యానికి పునాది, మన హక్కులకు రక్షణ, న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం వంటి విలువలకు ప్రతిబింబం.రాజ్యాంగం ఆమోదం 1949 నవంబర్ 26న, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలోని రాజ్యాంగ సభ మన రాజ్యాంగాన్ని ఆమోదించింది.ఈ రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చింది, అప్పుడే భారతదేశం గణతంత్ర రాజ్యంగా మారింది.ఈ రాజ్యాంగం న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ సోదరభావం వంటి ప్రాథమిక విలువలకు పునాది వేస్తుంది.కాబట్టి ఈ విషయాలు ప్రతీ పాఠశాల లో విద్యార్థుల కు బోధించే విదంగా, రాజ్యాంగ పిటిక ను ప్రతి పాఠశాల లో చదివించే విదంగా చూడాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఉత్సవాల కమిటీ సభ్యులు వివిధ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరిన పేదోడి సొంతింటికల

## ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం....

## నియోజకవర్గ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కలెక్టర్, సబ్ కలెక్టర్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లను నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం పోరెడ్డి గూడెం, మిర్యాలగూడ మండలంలోని గూడూరు, ఇందిరమ్మ గృహప్రవేశం కార్యక్రమాలను మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ చేతుల మీదుగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన మాటను నెరవేరుస్తున్నాం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# బీ ఓ స్వి అవగాహన సదస్సుల కార్యక్రమం ప్రారంభం

- వికారాబాద్ జిల్లాలో బీ ఓ స్వి అవగాహన సదస్సుల కార్యక్రమం ప్రారంభం.



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు తరపున 10 రోజుల పాటు నిర్వహించనున్న అవగాహన సదస్సులు BOC సామాజిక భద్రత పథకాలు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, గోడపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో.అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి వికారాబాద్ జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ శ్రీ. బి. వాల్య అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ యాదయ్య అంకిత స్వచ్ఛంద సంస్థ శ్రీ. ప్రకాష్ కుమార్ పాల్గొన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలు పొందడానికి BOC రిజిస్ట్రేషన్ & రీన్యువల్ తప్పనిసరి అని, భవన ఇతర నిర్మాణ కార్మికులు అందరూ నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**ప్రధాన సంక్షేమ పథకాలు :**

1. ప్రమాద మరణ సహాయం రూ ₹10,00,000/- 2.సహజ మరణ సహాయం - రూ₹2,00,000/- 3.వైకల్య సహాయం రూ₹5 లక్షల వరకు. 4. పెళ్లి కానుక - రూ ₹30,000/- 5.ప్రసూతి సహాయం - రూ₹30,000/- 6.-హాస్పిటలైజేషన్ రిలీఫ్ - నెలకు %=ం%.4500/- గరిష్ఠంగా 3 నెలలు వరకు. 7.నమోదు లేని కార్మికుల మరణాలకు ప్రత్యేక సహాయం %- ₹.50,000/- %8.-ఆయుష్మాన్ భారత్ %- ₹%5 లక్షలు వార్షికం.ఈ 10 రోజుల అవగాహన కార్యక్రమం లో (24-11-2025 నుండి 03-12-2025 వరకు) భవన ఇతర నిర్మాణ కార్మికులు అందరూ పాల్గొని విజయవంతం చేయగలరు అని కోరుచున్నారు. సంగ్రహంబీ ఓ స్వి కార్మికుల సంక్షేమం కోసం రూపొందించిన ఈ 10 రోజుల అవగాహన సదస్సులు, ప్రతి నిర్మాణ కూలీకి ప్రభుత్వ పథకాలు చేరేలా చేయడమే లక్ష్యం.జిల్లా కార్మిక శాఖ, యూనియన్లు, కాంట్రాక్టర్లు, స్థానిక సంస్థలు సమిష్టిగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కట్టుబడి ఉన్నట్లు తెలియజేశారు.

# పెండింగ్ ఫైల్స్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి



- విధుల్లో అలసత్వం నిర్వహించవద్దు.
- వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా .

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలోని (డీపీవో) వివిధ విభాగాలను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలోని అడ్మినిస్ట్రేషన్, డీసీఆర్బీ (డి సి ఆర్ బి), స్పెషల్ బ్రాంచ్,సైబర్ క్రైమ్ తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి, అక్కడ నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బందితో, అధికారులతో ముఖాముఖిగా మాట్లాడి వారి పనితీరును, బాధ్యతలను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ ఆవరణను, భాద్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.అనంతరం ఎస్పీ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా వివిధ సెక్షన్ల పరిధిలో ఉన్న ఫైల్స్ ఏవీ పెండింగ్ లో ఉంచకూడదని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు గాని, శాఖాపరమైన సమస్యలు గాని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. అనవసరమైన జాప్యం చేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని. ప్రతి ఫైల్ పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలన్నారు.అలాగే, జిల్లా పోలీస్ కార్యాలయంలోని అన్ని విభాగాల అధికారులు సిబ్బంది ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ పని చేయాలని ఎస్పీ తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ పనులను వేగవంతం చేయాలని, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని స్పష్టం చేశారు. విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# మహిళలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



- కోరుట్ల నియోజకవర్గంలో రూ. 2.58 కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ
- అయిలాపూర్ రైతు వేదికలో ఘనంగా ప్రారంభం
- జగిత్యాల అదనపు కలెక్టర్ రాజగౌడ్ పిలుపు

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :**కోరుట్ల నియోజకవర్గంలోని 2766 మహిళా స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 2 కోట్ల 58 లక్షల వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం మంగళవారం అయిలాపూర్ గ్రామంలోని రైతు వేదిక వద్ద ఘనంగా ప్రారంభమైంది. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై చెక్కులు పంపిణీ చేశారు.

**మహిళా సంఘాలకు ప్రభుత్వం అండ**

జగిత్యాల జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (DRDA) మరియు సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజ్ గౌడ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక వినూత్న పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. మహిళలకు పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు, సోలార్ ప్లాంట్లు, పాఠశాల యూనిఫాం కుట్టు పనులు మహిళా సంఘాలకు అప్పగించడం, ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ వంటి కార్యక్రమాలు దేశంలోనే ఆదర్శవంతంగా నిలుస్తున్నాయని కొనియాడారు. వడ్డీ లేని రుణాల పథకం గురించి మహిళలందరికీ అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**మహిళలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

ప్రభుత్వం మహిళల కోసం అందిస్తున్న అన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను గ్రామీణ మహిళలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జీవాకర్ రెడ్డి, ఎంపీడీవో రామకృష్ణ, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా-మండల-గ్రామ సమాఖ్య సభ్యులు, సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి

**నేటి సాక్షి, గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండలంలోని చొక్కా రావు పల్లె గ్రామపంచాయతీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మాజీ సర్పంచ్ ముస్కు కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళ సంక్షేమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం అంకిత భావంతో పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు ముస్కు ఉపేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అనంత రెడ్డి మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ముస్కు తిరుపతి రెడ్డి నాయకులు మోహన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నాలుగు మండలాలకు వడ్డీ లేని రుణాలు



**నేటి సాక్షి ,చేర్యాల :** తెలంగాణ ప్రభుత్వం స్వయం సహాయకసంఘాల ద్వారా మహిళలకు పంపిణీ చేస్తున్న వడ్డీలేని రుణాల పరిమితిని పెంచాలని. చేర్యాల మండలం ముస్త్యాల గ్రామ రైతు వేదికలో నియోజకవర్గ పరిధిలోని చేర్యాల మద్దూరు కొమురవెల్లి దులిమిట్ట నాలుగు మండలాలకు గాను 1.55 కోట్ల వడ్డీలేని రుణాలను పంపిణీ కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా కలెక్టర్ హైమావతి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వడ్డీలేని రుణాలను 5 లక్షల కంటే ఎక్కువ పరిమితి పెంచాలని, రాజకీయాలకు అతీతంగా పనిచేస్తానని తెలుపుతూ ప్రభుత్వాలు బడుగు బలహీన వర్గాల కోసం పనిచేయాలని కోరారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం పనిచేస్తుందని, సంకల్పం ఉంటే భగవంతుడు కూడా మనకు తోడుండి ముందుకు నడిపిస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఆర్డీఓ సుధీర్, తహసీల్దార్ దిలీప్ నాయక్, మండల సమాఖ్య అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల భవనం ప్రారంభం


**1.10 కోట్ల రూపాయిలతో వ్యయంతో -ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల రూరల్) :** రాష్ట్రం బాగుపడాలి అంటే అది చదువు తోనే సాధ్యం అని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.బాపట్ల మండలం నరసాయపాలెం గ్రామంలో 1.10 కోట్ల రూపాయిలతో వ్యయంతో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల నిర్మించడం జరిగింది.ఆ పాఠశాలను నూతన భవనం మంగళవారం ప్రారంభం కార్యక్రమంలో అధికారులు ఏర్పాటు చేసారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం లో ప్రభుత్వం విద్యార్థులు భవిష్యత్ కొరకు కృషి చేస్తున్నాస్తుంది అని ప్రతి విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థాయి చేరాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ గ్లోరియా, తాసిల్దార్ సలీమా, బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,బాపట్ల మండలం పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, టీడీపీ నాయకులు నిజాం మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్ప స్వామి 25వ మహాపడి పూజలో పాల్గొన్న...

**మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 25 :** అమీర్పేట్ లోని ఎల్లారెడ్డి గూడ సాయి మణికంఠ నిలయంలో గొంటి శ్రీనివాస యాదవ్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన 25వ మహాపడి పూజ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మాజీ మంత్రివర్యులు శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తో కలిసి పాల్గొనడం జరిగింది..అనంతరం శ్రీ అయ్యప్ప స్వామివారికి, స్వాములు, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి చేశారు..ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
26 నవంబర్ 2025


# మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



## ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**నేటి సాక్షి, గుంటూరు జిల్లా ప్రతినిధి :** మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రతి మంగళవారం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మహిళా గ్రీవెన్స్ డే ఆరవవారం విజయవంతంగా జరిగింది. ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రతి మహిళతో ఒక్కొక్కరితో సమావేశమయ్యారు. గత ఆరు వారాలలో మొత్తం 300కు పైగా మహిళల నుండి అర్జీలు స్వీకరించగా, వాటిలో దాదాపు 200 అర్జీలకు ఇప్పటికే సమాధానాలు ఇవ్వడం, సమస్యలను సంబంధిత శాఖలకు పంపించి పరిష్కార దిశగా తీసుకెళ్లడం జరిగినట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మిగిలిన పెండింగ్ గ్రీవెన్సులను కూడా క్రమం తప్పకుండా ఫాలోఅప్ చేసుకుంటూ మహిళల కోసం ప్రత్యేకంగా పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. పశ్చిమ నియోజకవర్గంలో మహిళలు తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకునే వేదికగా మంగళవారం గ్రీవెన్స్ డే ఒక మంచి ఆదరణ పొందుతోంది. ప్రజల సమస్యలను పరిష్కరించడం తన బాధ్యతగా భావిస్తున్నానని, మహిళల సమస్యలు వింటూ, అవి పరిష్కారమవు తున్నప్పుడు కలిగే సంతృప్తి ఎంతో గొప్పదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మహిళల పక్షంలో నిలబడి, ఆడపిల్లలు ఎక్కడా ఇబ్బంది పడకుండా ఉండేలా కార్యాచరణ చేపడుతున్నామని తెలిపారు. అదేవిధంగా పిచ్చి మొక్కలు, ఖాళీ స్థలాల సమస్యలు, కుక్కల బెడద, డ్రైనేజ్ ఇబ్బందులు, రోడ్లు లేకపోవడం వంటి స్థానిక అభివృద్ధి సమస్యలతో పాటు కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, కుటుంబ వేదింపుల సంబంధిత ఫిర్యాదులు కూడా ఎక్కువగా వస్తున్నాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ కేసులన్నింటినీ లాయర్ విజయలక్ష్మి సహకారంతో త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. దిశా స్టేషన్ నుండి ఒక ఎస్సై ను ఆఫీసుకు డ్యూటీకి పంపేలా ఏర్పాటు చేసి, మహిళల లా %α% ఆర్డర్ సమస్యలను తక్షణమే పరిష్కరించడం జరుగుతోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. పశ్చిమ నియోజకవర్గంలో గంజాయి నిర్మూలన కోసం ఎస్పీ కి ప్రత్యేక లేఖ ఇచ్చినట్లు, గంజాయి సంబంధిత స్పాట్‌లను గుర్తించి అందజేసిన ప్రదేశాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నందుకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం 80% వరకు గంజాయి సమస్య నియంత్రణలోకి వచ్చిందని, ఇకపై పూర్తిగా నిర్మూలించాలని లక్ష్యంగా కృషి కొనసాగుతున్నట్లు తెలిపారు. మహిళల సంక్షేమం కోసం తమ ఆఫీస్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఇంకా తెలియని మహిళలు కూడా ఈ గ్రీవెన్స్ డేను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.

# ఉచిత మెగా పశువైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలి

- **విజయవాడ డైరెక్టరేట్ జాయింట్ డైరెక్టర్ టి వి సుధాకర్**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** గ్రామాలలో నిర్వహిస్తున్న ఉచిత మెగా పశువైద్య శిబిరాలను రైతులు ఉపయోగించుకోవాలని విజయవాడ డైరెక్టరేట్ జాయింట్ డైరెక్టర్ టి వి సుధాకర్ పేర్కొన్నారు. కర్లపాలెం మండలం యాజలి గ్రామంలో రాష్ట్రీయా గోకుల్ మిషన్ ఆంధ్ర ప్రదేశ్ పశుగణభివృద్ధి సంస్థ ,పశు సంవర్ధక శాఖ మరియు శ్రీ సత్య సాయి సేవ సమస్థలు బాపట్ల జిల్లా గ్రామ సేవల విభాగం సంయుక్తంగా మెగా ఉచిత వైద్య శిబిరం మరియు మేలు జాతి లేగ దూడల అందాల పోటీను నిర్వహించారు. ఈ శిబిరంలో 115 పశువులకు గర్భ కోశ వ్యాధి చికిత్స,800 జనరల్ కేసులు,200 దూడలకు నట్టల నివారణ చేయడం జరిగింది. 120 లేగ దూడలు అందాల పోటీలో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ అన్సారీ,కిరణ్ ,తిరుమల తేజ,సాహిత్య, నాగార్జున, రేచల్ దివ్య,శివ కుమారి,వనజా లక్ష్మీలు పాల్గొని గర్భకోశ వ్యాధులు,జనరల్,నట్టల నివారణకు వైద్య పరీక్షలు నిర్వహించి విశ్రాంత డాక్టర్ పున్నయ్య శాస్త్రి సమకూర్చిన మందులను అందజేశారు. లేగ దూడల ప్రదర్శన నిర్వహించి ప్రథమ ద్వితీయ,తృతీయ బహుమతులు, రైతులకు కన్సలెంట్ బహుమతులు అందజేశారు. పశువుల రైతులకు జామ, మామిడి మొక్కలను శ్రీ మంతెన నాగరాజు గారు శ్రీరామకృష్ణ కల్చరల్ అసోసియేషన్, బుద్ధాం వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎ.హెచ్. ఓ. బాపట్ల డా. వి.వేణు గోపాల్ గారు , ఈ.ఓ. డీఎల్ డి ఏ వై.సుధాకర్ గారు, ఏ డి వి.శ్రీనివాసరావు ,బాపట్ల మండలం గ్రామ సేవల విభాగం జిల్లా ఇంచార్జి తుమ్మల శ్రీనివాసరావు, ఇంచార్జి కన్వీనర్ అచ్యుత వెంకన్న,ఇంకొల్లు శ్రీనివాసరావు, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శనగర్ అభివృద్ధికి సహకరిచండి



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీ అభివృద్ధి పనులను చేపట్టాలని కోరుతూ స్థానిక నివాసులు మంగళవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి

## కాంగ్రెస్ ఇంచార్జి నర్సింగ రావుకు వినతిపత్రం

నర్సింగ రావుని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆదర్శనగర్ కాలనీలో గత కొంత కాలంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని,ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు.

## అభివృద్ధికి ఖచ్చితంగా సహకరిస్తా.!

ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ రావు మాట్లాడుతూ..'ఆదర్శనగర్ కాలనీ అభివృద్ధి మా ప్రభుత్వ ప్రాధాన్యత. వినతిపత్రంలో పేర్కొన్న అంశాలను వెంటనే సంబంధిత అధికారులతో సమీక్షించి,అవసరమైన చోట అభివృద్ధి పనులని చేపడతామని హామీ ఇచ్చారు. ఆదర్శ నగర్ కాలనీ నివాసుల తరపున వినతిపత్రం అందజేసిన వారిలో ఆకుల రంజిత్, బూరుగు రామస్వామి, ఆర్. భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# డ్యాం కూల్చివేత ఘటనపై తరలి వెల్లిన బిఆర్ఎస్ నాయకులు

- **బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న ఆధ్వర్యంలో**



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్ ) :** జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలో మానేరు వాగుపై చెక్ డ్యామ్ పేల్చిన ఘటనా స్థలాన్ని మంగళవారం సిద్దిపేట మాజీ మంత్రి ,ఎమ్మెల్యే హరీశ్ రావు, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మానకొండూరు నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరిశీలించారు. డ్యాం కూల్చివేత ఘటనపై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదేశాల మేరకు గన్నేరువరం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న ఆధ్వర్యంలో జంగపల్లి మాజీ ఎంపిటిసి హనుమండ్ల మల్లేశం,మాజీ ఉప సర్పంచ్ అట్టికం రవి కుమార్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు అట్టికం శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ మండల యూత్ నాయకులు తాడూరి వంశీకృష్ణారెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి తరలి వెళ్లారు. డ్యామ్ కూల్చివేత ఘటనపై స్థానికులు, రైతులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఈ నిర్మాణం పై దాడి చేసి కూల్చి వేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ చర్య కేవలం సాధారణ విధ్వంసం కాదని దీని వెనుక కుట్రకోణం దాగి ఉందని అది కూడా బలమైన ఇసుక మాఫియా పనేనని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బహిరంగంగా ఆరోపిస్తున్నారు. తనుగుల వాగులో కొన్ని రోజులుగా జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాల కోసమే ఈ అమానుష చర్యకు పాల్పడి ఉంటారని స్థానిక ప్రజల్లో బలమైన చర్చ నడుస్తోంది. ఈ చెక్ డ్యామ్ ఉండటం వలన నీటి నిల్వ కారణంగా ఇసుక తవ్వకాలకు అడ్డంకి ఏర్పడుతోంది. ఈ అడ్డంకిని తొలగించుకునేందుకే కోట్ల రూపాయల వ్యాపారం చేసే ఇసుక మాఫియా ముఠా ఈ కుట్రపూరిత చర్యకు పాల్పడి ఉంటుందని అన్నారు..

# వెయిట్ లిఫ్టింగ్ లో సత్తా చాటిన చిలుకూరు వాసి.

## .ఎడవెల్లి యశ్వంత్ గౌడ్



**నేటి సాక్షి. చిలుకూరు .మండలం :** ఈ నెల 21, 22, 23 తేదీలలో వరంగల్ జిల్లా కాకతీయ యూనివర్సిటీలో జరిగినటువంటి తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ మెన్ వుమెన్ యూత్ బాయ్స్ & గర్ల్స్ పోటీలలో సీనియర్, జూనియర్ రెండు విభాగాలలో 110 కేజీల కేటగిరీలో క్లీన్ అండ్ జర్క్ 245 కేజీల బరువు ఎత్తి రాష్ట్రంలో రెండు మొదటి స్థానాలు సాధించి రెండు గోల్డ్ మెడల్స్ గెలుచుకొని ఫిబ్రవరి 2026 ఉత్తర ప్రదేశ్ లో జరగబోయే నేషనల్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు సెలెక్ట్ కావడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర క్రీడల శాఖ మాత్యులు వాకిటి శ్రీహరి గారు యశ్వంత్ గౌడ్ ను ప్రత్యేకంగా అభినందించి నీకు భవిష్యత్తులో ఏ అవసరం ఉన్న నా దగ్గరకు డైరెక్ట్ గా రమ్మని ప్రోత్సహించడం జరిగినది. ఇట్టి మెడల్స్ బహూకరణ వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కె ఆర్ నాగరాజు గారు అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముకిరి శృతి రావు, జనరల్ సెక్రెటరీ వెంకటరమణ గారు జాయింట్ సెక్రెటరీ హనుమంతు రాజుగారు వైస్ ప్రెసిడెంట్ పాలడుగు ఖ్యాతిగారు ఇంకా రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రెసిడెంట్లు కార్యవర్గ సభ్యులు, కోచ్ లు పాల్గొనడం జరిగింది.

# నారాయణపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం



**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 25 :** నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన ప్రశాంత్ కుమార్ రెడ్డిని గజమాల, పూలమాలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని ఆయన పేట జిల్లా బీసీ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గొల్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ధన్వాడ మరికల్,కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా సంఘం నాయకురాలు వినీతమ్మ, బొంత మొగులయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు కలగకుండా పటిష్ట బందోబస్తు

## జగిత్యాల డిఎస్పి రఘు చందర్




**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం రోజున గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామంలో రేపటి నుండి ప్రారంభం కానున్న మల్లన్న దేవుని ఏడువారాలపాటు జరిగే జాతర ఉత్సవాల లో భాగంగా బందోబస్తు కి హాజరైన పోలీస్ సిబ్బందికి జగిత్యాల సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ డి. రఘు చందర్ ఆధ్వర్యంలో బ్రీఫింగ్ ఇవ్వడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్ మాట్లాడుతూ జాతరకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే జాతరకు వచ్చే ప్రజలకు వచ్చేటప్పుడు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా వెళ్లాలని ,మితిమీరిన వేగంతో మరియు ఓవర్ లోడ్ తో వాహనాల్లో వెళ్లకూడదని సూచించినారు. అలాగే ప్రతి ఒక్కరూ పోలీస్ సిబ్బందికి సహకరించాలని కోరినారు. ఇట్టి కార్యక్రమానికి ధర్మపురి సిఐ ఏ. రామ్ నర్సింహారెడ్డి, గొల్లపల్లి ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి, ధర్మపురి ఎస్ఐ, వెల్గటూరు.ఎస్సై మరియు సిబ్బంది హాజరైనారు.

# ప్రమాదాలు లేని బాపట్లగా చూడాలి

- దాతల సహకారం తో ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డు ఏర్పాటు
- ఏర్పాటుచేసిన ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా ప్రతినిధి :** ప్రమాదాలు జరగని బాపట్లగా ప్రతి ఒక్కరూ తీర్చిదిద్దాలని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు. బాపట్ల కర్లపాలెం రహదారిలో సభ్యులు బీమా కోటేశ్వరరావు ఆర్థిక సహకారంతో ప్రమాదాల నివారణకు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును మంగళవారం జంక్షన్ వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో అత్యధిక సంఖ్యలో జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ప్రజలు మరణిస్తున్నారని,రోడ్డు ప్రమాదాల నివారించడానికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కొంతమేర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తూ, ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. బాపట్లలో నాలుగు వైపులా ప్రమాదాలు జరగకుండా తమ వంతు బాధ్యతగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తూ ప్రజలలో మరింత అవగాహన కల్పిస్తున్నామన్నారు. పోలీసులు,మోటార్ వాహనాల తనిఖీ అధికారులు నిరంతరం రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు కృషి చేస్తున్నారని అందులో భాగంగా ఆర్గనైజేషన్ సభ్యులు బీమా కోటేశ్వరరావు ఆర్థిక సహాయంతో బాపట్ల కర్లపాలెం రహదారిలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశామని చెప్పారు. బీమా కోటేశ్వరరావును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, కార్యదర్శి బత్తుల సురేష్, సంయుక్త కార్యదర్శి బొగ్గవరపు శివ,కోశాధికారి జోగి సువర్ణరాజు,విన్నకోట శ్రీనివాసరావు, బండ్రెడ్డి అంకమ్మ రావు, పెద్దమల్లు శ్రీకాంత్,సుబ్బారావు, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం మండలానికి సంబంధించిన వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి మాజీ సర్పంచ్ లు చిర్ర గంగాధర్ సత్యనారాయణ గౌడ్ అరవింద్ గౌడ్ పస్సం నారాయణ నేరల్ల మహేష్ ఎల్లలా గంగారెడ్డి దేవాందర్ గౌడ్ కొక్కుల జలందర్ వెంకటేష్ సుమన్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు

## మొరం, గ్రావెల్ తీయుటకు అనుమతిలేదు

**మైనింగ్ ఏడి జైసింగ్**



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల రూరల్ మండలంలోని నర్సింగాపూర్ రెవిన్యూ గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వే నెం 437 మరియు పరిసర ప్రాంత ప్రభుత్వ మరియు పట్టా భూములలో మొరం, గ్రావెల్ తీయుటకు అనుమతిలేదని జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ అధికారులు మైనింగ్ ఏడి జైసింగ్ తెలిపారు. అనుమతులు లేకుండా అతిక్రమించిన వ్యక్తులపై చట్టరీత్య చర్యలు తీసుకోబడునని, అందుకు ఉపయోగించిన వాహనాలను జప్తు చేయబడునని జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ అధికారులు మైనింగ్ ఏడి జైసింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయల్టీ ఇన్స్పెక్టర్ తిరుపతి రావు ,సిబ్బంది ఉన్నారు.

## గ్రామ పంచాయతీలకు మ్రోగిన ఎన్నికల నగారా

**రెండో విడతలో బెజ్జంకి- షెడ్యూల్ విడుదల**

**నేటి సాక్షి, బెజ్జంకి :** గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్‌లో భాగంగా బెజ్జంకి మండలం రెండో విడతలో చేరింది. ఈ విడతలో మండలానికి చెందిన మొత్తం 24 గ్రామ పంచాయతీలు పోలింగ్‌కు సిద్ధమవుతున్నాయి. రెండో విడత షెడ్యూల్ , నోటిఫికేషన్: నవంబర్ 30, నామినేషన్ల స్వీకరణ: నవంబర్ 30 – డిసెంబర్ 2 వరకు, వడపోత: డిసెంబర్ 3 అభ్యంతరాల స్వీకరణ: డిసెంబర్ 4 ఉపసంహరణ ముగింపు: డిసెంబర్ 6 చెల్లుబాటు అయ్యే నామినేషన్లు: డిసెంబర్ 6 పోలింగ్: డిసెంబర్ 14న జరగనుంది. పోలింగ్ & కౌంటింగ్ వివరాలు పోలింగ్ సమయం: ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కౌంటింగ్: అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి ప్రారంభం ఉ పసర్పంచ్ ఎన్నిక: కౌంటింగ్ అనంతరం అదే రోజు. రెండో విడతలో మొత్తం 24 పంచాయతీలు ఉండటంతో మండలవ్యాప్తంగా రాజకీయ చర్చలు, అభ్యర్థుల సమాయత్తం, గ్రామాల్లో ఎన్నికల సందడి స్పష్టంగా కనిపిస్తోంది. నోటిఫికేషన్ విడుదల కావడంతోనే గ్రామాల్లో ఎన్నికల వేడి మరింత పెరిగింది.

## అమల్లో ఎన్నికల కోడ్....

**ఎన్నికల విధులను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు :**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నేటిసాక్షి, నల్లగొండ :** ఎన్నికల విధులను ఎవ్వరైన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికారులు ఎన్నికల నియమాలను తప్పకుండా పాటించచాలన్నారు. ఎంపీ డిఓ లు, ఎంపిఓ లు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, మరోసారి అవసరమైన మౌలిక సదుపాయాలు పరిశీలించాలని చెప్పారు. ముఖ్యంగా విద్యుత్, తాగు నీరు, ర్యాంపులు, తదితర సౌకర్యాలు చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులు అత్యంత బాధ్యతతో నిర్వహించాలని, ఎన్నికల విధుల్లో ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం వహించినా విధులకు హాజరు కాకపోయినా సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'పంచాయతీ' ఎన్నికల షెడ్యూల్ విడుదల.!



- డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మూడు విడతలుగా ఎన్నికలు
- (25-11-2025) నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలు
- జగిత్యాల జిల్లాలో 385 గ్రామ పంచాయతీలు, 3536 వార్డులకు ఎన్నికల పోరు

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మూడు దఫాలుగా పోలింగ్ జరగనుండగా, ఈ రోజు నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. జగిత్యాల జిల్లాలోని 385 గ్రామ పంచాయతీలు, 3536 వార్డులకు ఈ ఎన్నికలు కీలకంగా మారనున్నాయి.

మూడు దఫాల షెడ్యూల్–అమలులోకి ఎన్నికల కోడ్

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని మీడియాతో మాట్లాడుతూ.. తొలి దశ పోలింగ్ డిసెంబర్ 11న, రెండో దశ 14న, మూడో దశ 17న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుందని ప్రకటించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచే ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు. నామినేషన్లు ఎల్లుండి (26-11-2025) నుంచి స్వీకరించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, శాంతియుతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు హామీ ఇచ్చారు. ఈ రోజు నుంచే రాష్ట్రవ్యాప్తంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వచ్చింది.

### జగిత్యాల జిల్లాలో ఈవిధంగా..

తొలి దఫా (డిసెంబర్ 11): మేడిపల్లి, భీమారం, కథలాపూర్, కోరుట్ల, మెట్ పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాలు రెండో దఫా (డిసెంబర్ 14):జగిత్యాల రూరల్, సారంగాపూర్, రాయికల్, బీర్పూర్, మల్యాల, కొడిమ్యాల మండలాలు మూడో దఫా (డిసెంబర్ 17): ధర్మపురి, బుగ్గారం, ఎండపల్లి, వెల్గటూర్, గొల్లపల్లి, పెగడపల్లి మండలాల్లో పంచాయతీ ఎన్నికలు ముగుస్తాయి. ఈ ఎన్నికలతో గ్రామీణ స్థాయిలో.. రాజకీయ రంగు మారనుంది. గతంలో ఏకగ్రీవాలు ఎక్కువగా ఉండగా, ఈసారి పలు చోట్ల తీవ్ర పోటీ నెలకొనే అవకాశం కనిపిస్తోంది.

### రాజకీయ పార్టీల్లో కదలిక.. ప్రజల్లో ఆసక్తి

ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే అన్ని రాజకీయ పార్టీల్లో హడావిడి మొదలైంది. అభ్యర్థుల ఎంపిక, ప్రచార ప్రణాళికలు, గ్రామాల్లో సమావేశాలు వేగంగా జరుగుతున్నాయి. గ్రామీణ ప్రజలు కూడా తమ గ్రామానికి ఎవరు సర్పంచ్‌గా, వార్డు మెంబర్‌గా రావాలనే చర్చల్లో మునిగిపోయారు. ఈ ఎన్నికలు గ్రామీణాభివృద్ధికి కీలకమని, అధికారంలో ఉన్న పార్టీకి బలం చేకూర్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు ఎన్నికల కోడ్ అమలుతో ప్రభుత్వం కొత్త పథకాలు, నిధుల విడుదలలపై ఆంక్షలు విధించబడ్డాయి. డిసెంబర్ 17 తర్వాత కొత్త సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు అధికారం చేపట్టనున్నారు.

# రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

**జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్**



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ఎరువుల దుకాణాల డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులనే విక్రయించాలని, నకిలీ విత్తనాలు విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ అన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని పలు ఎరువులు, విత్తనాల దుకాణాలైన రైతు మిత్ర ఫర్టిలైజర్స్, సాయి మహేశ్వర ఫర్టిలైజర్స్, అమర్ సాయి ఫర్టిలైజర్స్, ఎంబి. అక్కయ్య ఫర్టిలైజర్స్ మొదలైన షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ, రైతులకు డీలర్లు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను విక్రయించాలని ఆదేశించారు. అనంతరం రైతులు తప్పని సరిగా నాణ్యమైన విత్తనాలనే కొనుగోలు చేయాలని, విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే ప్రతి సారి విక్రయ రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని, విత్తనాలను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే తీసుకోవాలని, నాణ్యత వివరాలు పూర్తిగా పరిశీలించి కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు తీసుకున్న రసీదులను పంట కాలం మొత్తం భద్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రస్తుత యాసంగి సీజన్ పై ప్రస్తుతం జిల్లాలో చలి తీవ్రంగా ఉన్నందున, రైతులు విత్తనాలు నాటే కార్యక్రమాన్ని ఒక వారం రోజులపాటు వాయిదా వేసుకోవడం మంచిదని సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారులు, ఇతర సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్థంభాల మరమత్తుల పనుల శంకుస్థాపన



- విద్యుత్ తీగలు, విద్యుత్ స్థంభాల మరమత్తుల పనుల శంకుస్థాపన

**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లె గ్రామం విద్యుత్ వైర్లు, విద్యుత్ స్థంభాల పనులకు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ వయోవృద్ధులు వికలాంగులు మరియు ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి శంకుస్థాపన చేశారు మంగళవారం రోజున ధర్మపురి నియోజకవర్గంలో 140 గ్రామాలు గాను 4.03 కోట్ల నిధులు మంజూరు కాగా మొదటగా గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లె ఎస్సీ కాలనీ లో శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. శ్రీరాములపల్లె, దట్నూరు, గొల్లపల్లి గ్రామాలలో ఇండ్లపై ప్రమాదకరంగా విద్యుత్ తీగలు, విద్యుత్ స్థంభాల మరమత్తుల పనుల కొరకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యలను తీసుకెళ్లగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే 4.03 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందిని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు మంజూరైన పనులను వెంటనే ప్రారంభించి వేగవంతంగా సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శ్రీరాముల పల్లె గ్రామం నుండి మ్యాదం పల్లి గ్రామం వరకు మూడు కిలోమీటర్ల దూరం రోడ్డు పనులు త్వరలో పూర్తి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో విద్యుత్ అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు